మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

నేడు చిలువూరులో నిమ్మ రైతుల సదస్సు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: చిలువూరు షాదీ ఖానాలో నిమ్మతోటలు సాగు చేసే కౌలు రైతుల్ని సమీకరించి శనివారం సదస్సు నిర్వహించనున్నామని, జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన దుగ్గిరాలలో మాట్లాడుతూ ఈ ఏడాది ధర ఉన్నా కాపు లేక నిమ్మ రైతులు అల్లాడిపోతున్నారన్నారు. నిమ్మ రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలిసేలా నేటి సదస్సులో కార్యాచరణ ఉంటుందన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వై.జగన్నాథం, మండల సహాయ కార్యదర్శి షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

తాడికొండ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పేర్కొన్నారు. గుంటూరు జేకేసీ రోడ్డులోని నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన శుక్రవారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. తాడికొండ, తుళ్లూరు, మేడికొండూరు, ఫిరంగిపురం మండలాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పోలీసు శాఖ, రెవెన్యూ, పంచాయతీ శాఖల్లో పలు సమస్యలు వచ్చాయని తెలిపారు. నేరుగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ చేసి పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: తాడికొండ ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయాయి. వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వస్తోందని, ఆసుపత్రికి వెళ్లే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మేమున్నాం మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సిబ్బందితో వాటిని తొలగించారు. ఆ ప్రాంతంలో క్లోరినేషన్ చేయించారు. ☛ పొన్నెకల్లు గ్రామంలోని ఫిల్టర్‌బెడ్ల వద్ద గడ్డి, పాచి విపరీతంగా పెరిగిపోయింది. దీంతో తాగునీటి శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని నీటి సంఘం అధ్యక్షుడు గుంటుపల్లి మధు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఫిల్టర్‌బెడ్ల వద్ద గడ్డి, పాచిని తొలగించారు. **-తాడికొండ, న్యూస్‌టుడే**

☛ అనంతవరంలో మురుగు కాలువల్లో దోమలు పెరిగి ఇబ్బంది పడుతున్నామని మేమున్నాం మీకు తోడుగా ద్వారా స్థానికులు సమస్యను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర నాయక్ పారిశుద్ధ్య కార్మికులతో సైడు కాలువల్లో దోమల నివారణ మందు చల్లించారు. ☛ పెదపరిమి ఎస్సీ కాలనీలో సైడు కాలువలను శుభ్రం చేయించాలని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా సమస్యను పంచాయతీ అధికారులకు తెలిపారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు.

-తుళ్లూరు, న్యూస్‌టుడే

గృహగణనకు సర్వం సిద్ధం

537 బ్లాక్‌లుగా మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ ✪ మే 1 నుంచి ప్రారంభం

మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలి విడత గృహగణన నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. 2011 జనగణన తరవాత నగర పరిధిలోని రెండు అర్బన్ ప్రాంతాలతో పాటు విలీన గ్రామాల్లో ఇందుకోసం సిబ్బందిని నియమించారు. వారికి అవసరమైన శిక్షణ ప్రారంభించారు.

✪ నగరాన్ని 573 బ్లాక్‌లుగా విభజించారు. గణనకు ఎన్యూమరేటర్లుగా 539 మంది, సూపర్‌వైజర్లుగా 87 మందిని ఎంపిక చేశారు? బ్లాక్‌కు వంద నుంచి 225 ఇళ్లు ఉంటాయి. 800 మంది జనాభాను తీసుకుని హెచ్‌ఎల్‌బీ (హౌస్ లిస్టింగ్ బ్లాక్) సిద్ధం చేశారు. వీరంతా మే 1 నుంచి ఇంటింటికి వెళ్లి ప్రత్యేక యాప్‌లో ప్రజలకు సంబంధించిన అన్ని వివరాలు నమోదు చేయనున్నారు. ఇందుకు ముందస్తుగా గణనకు సంబంధించిన సిబ్బంది మంగళగిరి డిగ్రీ కళాశాలలో శిక్షణ ప్రారంభించారు.

సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల శిక్షణ..

శిక్షణ పూర్తి చేసుకున్న మాస్టర్ ట్రైనర్లు నగరంలో గణన నిర్వహించే ఎన్యూమరేటర్లకు మూడు రోజుల శిక్షణ ప్రారంభించారు. బృందాలుగా ఎంపిక చేసి ఏ విధంగా గణన చేయాలనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు. శిక్షణ అనంతరం వచ్చేనెల 1వ తేదీ నుంచి 30 వరకు నగరంలో గృహగణన చేపట్టి 33 ప్రశ్నలకు సమాధానాలు రాబడతారు. 34వ ప్రశ్న సంబంధిత వ్యక్తుల చరవాణి నంబర్లకు సంబంధించినది. ఇది తప్పని సరికాదని, ఇష్టమైన వారు చెప్పొచ్చు లేదా చెప్పకపోయినా పరవాలేదంటున్నారు. వివరాలను సిబ్బంది యాప్‌లో పొందుపరుస్తారు. **- న్యూస్‌టుడే, తాడేపల్లి**

16 ఏళ్ల తరవాత

రాష్ట్రంలో 16 ఏళ్ల తరవాత చేపడుతున్న జనగణనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. కార్పొరేషన్‌లో ప్రిన్సిపల్ సెన్సెస్ అధికారిగా నగరపాలక కమిషనర్ వ్యవహరించనున్నారు. అడిషనల్ కమిషనర్ సిటీ సెన్సెస్ అధికారిగా, సెన్సెస్ ఛార్జి అధికారిగా డిప్యూటీ కమిషనర్ వ్యవహరిస్తారు. మండలాల్లో తహసీల్దార్లు వీటిని పర్యవేక్షిస్తారు. ప్రజలు ఎవరికి వారు ఈ నెల 16 నుంచి సాంకేతికతను ఉపయోగించి జనగణనను స్వీయ నమోదు చేసుకునే సౌలభ్యం కల్పించారు.

ఆధార్, ఓటీపీలు చెప్పనక్కర్లేదు..

'జనగణనకు వచ్చే సిబ్బందికి ఆధార్ లేదా ఎలాంటి ఓటీపీ చెప్పనవసరం లేదు. అలా చెప్పమని ఎవరైనా అడిగితే తిరస్కరించవచ్చని' సెన్సెస్ ఛార్జి అధికారి శ్రీకాంత్ తెలిపారు. 'ప్రాథమిక సమాచారం మాత్రమే అడుగుతారని, ఈ నెల 16 నుంచి 30 వరకు స్వీయగడువు నిర్ణయించారు. ఎవరూ బయోమెట్రిక్ నమోదు చేయాల్సిన అవసరం లేద'న్నారు.

కార్యకర్త కుటుంబానికి రూ. 5లక్షలు అందజేత



చెక్కు అందజేస్తున్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెదపరిమి గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త అత్తిపట్ల త్రినాథ్ కుటుంబ సభ్యులకు తెదేపా రూ.5 లక్షల బీమా సొమ్ము అందజేసింది. శుక్రవారం పెదపరిమిలోని ఒక కల్యాణ మండపంలో రైతులతో జరిగిన సమావేశంలో మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ల చేతుల మీదుగా త్రినాథ్ తండ్రి చంద్రశేఖర్‌కు రూ.5లక్షల చెక్కు ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, ధనేకుల వెంకట సుబ్బారావు, నూతలపాటి రామారావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లోకేశ్ చొరవతో టిడ్కోవాసులకు తాగునీరు



నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అబద్దయ్య

మంగళగిరి, మంగళగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ చొరవతో మంగళగిరి పరిధిలోని నిడమర్రు టిడ్కో గృహ సముదాయ వాసులకు శుద్ధి జలాలు అందించే సుజలాం, నీటిశుద్ధి కేంద్రాన్ని పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య శుక్రవారం ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేశ్ సూచనలతో దివీస్ ల్యాబొరేటరీస్ సీఎస్ఆర్ నిధులతో 28వ సుజలాం తాగునీటి జలశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించింది. తెదేపా గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తెదేపా నాయకులు కుర్రా బ్రహ్మం, మల్లవరపు వెంకట్, భీమవరపు శేషిరెడ్డి పాల్గొన్నారు.

ఊపందుకున్న పసుపు ధరలు

దుగ్గిరాల యార్డులో అమ్మకానికి పోసిన పసుపు

దుగ్గిరాల: దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు ధరలు ఊపందుకున్నాయి. గత నెలలో ఒక్కసారిగా రూ.5వేలకు పడిపోయాయి. దీంతో రైతులు కొంత సంయమనం పాటించాలని, అమ్ముకోవద్దని యార్డు వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆ స్థితి నుంచి కోలుకుని ఆశించన ధర పలుకుతోంది. గత వారం రోజులుగా ధరలు రూ.11వేలకు తక్కువ కాకుండా ఉంటున్నాయి. కొమ్ములు, కాయ రెండూ అదే స్థాయిలో ఉన్నాయి. శుక్రవారం కొమ్ములు క్వింటా రూ.11,650 నుంచి 12,611 వరకూ పలకగా కాయ కూడా అదే ధర నమోదైంది. 584.25 క్వింటాళ్ల అమ్మకం జరిగింది.

ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

అర్జీలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల రామాంజనేయులు అన్నారు. శుక్రవారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి రెవెన్యూ, పింఛన్లు, సంక్షేమ పథకాలకు సంబంధించిన 15 అర్జీలను స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలస్యమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

సామాజిక సేవలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు

తాడేపల్లి: సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయని కేఎల్‌యూ డీన్ డాక్టర్ కేఆర్ఎస్ ప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ సక్సెస్ మీట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆచార్యులు డాక్టర్ అమరేంద్ర, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ సెంథిల్ అథితన్, డాక్టర్ పవన్‌కుమార్, డాక్టర్ శాంతిశ్రీ, డాక్టర్ నాగమణి, డాక్టర్ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠ పూజలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక రథశాల వద్ద ఉన్న శ్రీసిద్ధిబుద్ధి సమేత లక్ష్మీగణపతి ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠకు సంబంధించిన పూజలు శుక్రవారం వైభవంగా మొదలయ్యాయి. ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అగ్నిప్రతిష్ఠాపన, వాస్తుహోమం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 12న ఉదయం 11.28 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరుగనుంది. అదే రోజు అన్నసంతర్పణ, స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు.

అగ్నిప్రతిష్ఠాపన చేస్తున్న అర్చకులు

ఘనంగా అంకమ్మతల్లి కొలుపులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి మహాశాంతి, కొలుపులు కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. కొలుపుల కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు చేసి చిట్టి కప్పెర ఉత్సవం ఊరేగింపు నిర్వహించారు. 11న అమ్మవారి వేషం, జల బిందెల, రణ కప్పెర ఊరేగింపు, 12న పూలకప్పెర ఊరేగింపు, పొంగళ్లు నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలిపింది.

CHANGE OF NAME

I, SEELAM SRINIVASA REDDY, S/o. Seelam Pulla Reddy, resident of D.No.7-525 Tipparla Bazar, Mangalagiri, Guntur District-522503, A.P., I declare that both names **SELAM SRINIVASA REDDY** or **SEELAM SRINIVASA REDDY** are one and the same and belongs to same person. My Surname is **SEELAM**.

సమస్యల పరిష్కారంలో మంత్రి ముందుంటారు

శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ జబీన్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఝాన్సీరాణి తదితరులు

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో మంత్రి లోకేశ్ ముందుంటారని ఎంపీపీ షేక్ జబీన్, దుగ్గిరాల ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఉన్నం ఝాన్సీరాణి అన్నారు. శుక్రవారం తుమ్మపూడి, చిలువూరు ద్వారా వెళ్లే మురుగు కాల్వపై రూ.1.20 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి వారు మాట్లాడారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు లోకేశ్ నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి 234 మీటర్ల పొడవైన ఈ రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు మరియరోజమ్మ, తెదేపా మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ నిజాముద్దీన్, పార్టీ గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి మేళం ఆనందమోహన్, డీసీ ఛైర్మన్ గొర్నెని అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆధార్ శిబిరాల షెడ్యూలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఈ నెలలో ఆధార్ శిబిరాల వివరాలను ఎంపీడీవో శ్రీనివాసరావు శుక్రవారం ప్రకటించారు. 15, 16 తేదీల్లో చింతలపూడి, పెదపాలెం, 17, 18 తేదీల్లో పేరకలపూడి, శృంగారపురం, 21, 22 తేదీల్లో మంచికలపూడి, పెదకొండూరు, 23న ఈమని-1 సచివాలయం, గొడవర్రు, 24న ఈమని-1 సచివాలయం, శృంగారపురంలో ఆధార్ శిబిరాలు ఉంటాయి. 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకూ దుగ్గిరాల, చిలువూరు-1 సచివాలయాల్లో శిబిరాలు ఉంటాయన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ అడ్డరోడ్డు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో అత్యవసర మరమ్మతుల నిమిత్తం శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు తెలిపారు. 220కేవీ మరమ్మతుల్లో భాగంగా తాడికొండ మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరమ్మతులు జరుగుతాయన్నారు.

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మండలంలో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందన్నారు.

పెదనందిపాడు: పెదనందిపాడు, వరగాని సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు, ఈదులపాలెం ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాంబశివరావు చెప్పారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 31/2025 in O.S No.962/2022

బిట్వీన్

పెంటారెడ్డి చైతన్యరెడ్డి ... డిక్రీ హోల్డర్

మరియు

తుమ్మల వెంకటరెడ్డి ... జె.డి.ఆర్

పైన పేర్కొన్న ఎగ్జిక్యూషన్ పిటిషన్ (E.P) లో డిక్రీ మొత్తం డబ్బును వసూలు చేయడం కోసం జె.డి.ఆర్.కు చెందిన క్రింద పేర్కొన్న స్థిరాస్తులను శ్రీ కోర్టువారి ముందు ది.28.04.2026 తేదీన ఉదయం 10.30 ని॥ల నుండి సాయంత్రం 5గంటల లోపు బహిరంగంగా వేలం నిర్వహించబడును. కావున యావన్మందికి తెలియచేయబడినది.

వేలం ప్రకటన

షెడ్యూల్

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ డిస్ట్రిక్ట్, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం D.No.133, Ac.0.33 సెంట్ల భూమి హద్దులు:- **తూర్పు:** తియ్యగురు వెంకటరామిరెడ్డి గారి భూమి హద్దు, **దక్షిణం:** తుమ్మల లక్ష్మారెడ్డి గారి భూమి హద్దు, **పడమర:** డొంక, **ఉత్తరం:** దమ్మిడి చిన అంకమ్మ గారి భూమి హద్దు.

డి.హెచ్.ఆర్ విలువలు: రూ.1,50,000/-

అమీనా విలువ: రూ.40,00,000/-

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ డిస్ట్రిక్ట్, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం D.No.570/A, Ac.0.50 సెంట్ల భూమి హద్దులు:- **తూర్పు:** పాటిబండ్ల సాంబశివరావు గారి భూమి హద్దు, **దక్షిణం:** ధూళిపాళ్ల కల్పన గారి భూమి హద్దు, **పడమర:** గోగినేని భారతి గారి భూమి హద్దు, **ఉత్తరం:** తాడిపర్తి కృష్ణారెడ్డి గారి భూమి హద్దు.

డి.హెచ్.ఆర్ విలువలు: రూ.2,00,000/-

అమీనా విలువ: రూ.50,00,000/-

వేలం తేదీ: 28.04.2026

తదుపరి విచారణ తేదీ: 13.05.2026

(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము)

మంగళగిరి ది.10.04.2026

B.L.చిన్నయ్య, D.అశోక్‌కుమార్

డిహెచ్ఆర్ తరుపు న్యాయవాదులు

2018లో దరఖాస్తు చేస్తే 2026లో సమన్లు

ఆర్టీఐ కమిషన్ తీరు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: చిలువూరులో పాఠశాల గురించి సమాచారం కోసం రెండో అప్పీల్‌కు 2018లో దరఖాస్తు చేస్తే కమిషన్ 2026లో సమన్లు ఇచ్చిన పరిస్థితి చూసి దరఖాస్తుదారు అవాక్కయ్యారు. చిలువూరుకు చెందిన నాగరాజు మాదిగ గ్రామంలో పాఠశాల గురించి 2018లో మండల విద్యాశాఖాధికారికి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు. దానికి సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో అదే సంవత్సరం మొదటి అప్పీల్‌కు వెళ్లారు. అక్కడి నుంచి తాను ఆశించిన నిర్దిష్టమైన సమాచారం రాకపోవడంతో రెండో అప్పీల్‌కు దరఖాస్తు చేశారు. దానికి దాదాపు 8 ఏళ్ల తర్వాత కమిషన్ నుంచి ఇప్పుడు నోటీసులు వచ్చాయి. సంబంధిత ప్రజా సమాచార అధికారికి, మొదటి అప్పీలేట్ అధికారికి ఈ నెల 8న సమన్లు ఇస్తూ ఆ సమాచారాన్ని దరఖాస్తుదారుకు పంపారు. దరఖాస్తుదారుడైన నాగరాజు ఈ నెల 22న నేరుగా కానీ వర్చ్యువల్ పద్ధతిలో కానీ హాజరుకావచ్చని పేర్కొన్నారు. దీనిపై నాగరాజు మాట్లాడుతూ కమిషన్ ఇన్నేళ్లకు స్పందిస్తే సమస్య పరిష్కారం ఎలాగని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుత్తు చౌర్యంపై రూ.6.08 లక్షల జరిమానా

తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తాడికొండ, న్యూస్‌టుడే: మండలంలో నిర్వహించిన విద్యుత్తు విజిలెన్స్ తనిఖీల్లో భాగంగా అధిక లోడ్ వాడుతున్న 101 మందికి రూ6.08 లక్షల జరిమానా విధించారని తాడికొండ విద్యుత్‌శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్‌శాఖ విజిలెన్స్ ఆపరేషన్స్ విభాగం సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాడికొండ మండలంలో తనిఖీలు నిర్వహించారు. 36 మంది అధికారులు, 125 మంది సిబ్బందితో 36 బృందాలుగా ఏర్పడి 2213 సర్వీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ అనుమతించిన కేటగిరిని మించి విద్యుత్తు వాడుతున్న సర్వీసుకు రూ.10వేలు, అధిక లోడ్ వాడుతున్న 101 మందికి రూ.6.08లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే పూర్తి వివరాలతో 94408 12263, 94408 12360 నంబర్లకు తెలియజేయాలని కోరారు. ఈ దాడుల్లో డీఈఈ కె.రవికుమార్, ఎన్.మల్లిఖార్జున ప్రసాద్, ఆపరేషన్ డీఈఈ కోటేశ్వరరావు, విజిలెన్స్ ఏఈఈ సతీష్ కుమార్, శివశంకర్, ఆపరేష్ ఏఈ నాగమల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

లింకు రోడ్లను బీటీగా మార్చేందుకు కృషి

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: లింకురోడ్లను బీటీగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు అన్నారు. శుక్రవారం అద్దంకమ్మ దేవాలయాన్ని ఆయన సతీమణి అనితతో కలిసి సందర్శించారు. యార్డు ఛైర్మన్ మాట్లాడుతూ.. ప్రత్తిపాడు నియోజకవర్గంలో లింకురోడ్లను తారురోడ్లుగా మార్చేందుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. మిర్చి పంటలను రైతులు ఆరబెట్టుకునేందుకు అవసరమైన డ్రయ్యర్ల కొనుగోలుకు కూడా ప్రతిపాదనలు పంపించామన్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో రైతుల పంట పొలాల మధ్య ఉండే డొంకరోడ్లను అభివృద్ధి చేయలేదన్నారు. అమరావతి రాజధానిని అడ్డుకునేందుకే మావిగన్ అంటూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

(ప్రభుత్వ రంగ షెడ్యూల్డ్ బ్యాంక్)

లీజు ప్రాతిపదికన ఆవరణ కావలెను

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఫిరంగిపురం మండలం, 113 తాళ్ళూరు, మెయిన్ రోడ్డులో ప్రస్తుతం ఉన్న 113 తాళ్ళూరు శాఖకు 2.0 కి॥మీ॥ల దగ్గరలో **1200 నుండి 1400 చదరపు అడుగుల** కార్పెట్ ఏరియా (బ్యాంక్ అవసరాలకు అనుగుణంగా సవరించడానికి సిద్ధంగా గల) విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్ లో మంచినీటి సదుపాయంతో తగినంత పార్కింగ్ ఏరియా, ATM స్థలం 60 చ॥గ॥ల నుండి 110 చ॥గ॥ల వరకు, తూర్పు ముఖంగా గల ఆర్ సి సి భవనము కావలెను. యజమానులు/ఇంటి యజమాని 'స్ట్రాంగ్ రూమ్'ను నిర్మించి ఇవ్వవలెను. ఆవరణ యజమానులు స్పష్టమైన మార్కెట్ టైటిల్ తో పాటు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్, స్థానిక అధికారుల నుండి వాణిజ్య వినియోగమునకు తగిన అనుమతి కలిగి వుండవలెను. యాజమాన్యం లేదా యజమానుల తరఫున చర్చలు జరిపే అధికారం కలిగినవారు **నరసరావుపేట ప్రాంతీయ కార్యాలయం / 113 తాళ్ళూరు శాఖ** నుండి టెక్నికల్ బిడ్/ప్రైస్ బిడ్ లను పొందవచ్చును మరియు టెక్నికల్ మరియు ప్రైస్ బిడ్ లను ప్రత్యేక సీల్డ్ కవర్లలో (1) 113 తాళ్ళూరు శాఖ కోసం 'టెక్నికల్ బిడ్' మరియు (2) 113 తాళ్ళూరు శాఖ కోసం 'ప్రైస్ బిడ్' అని రాసి **ది.02-05-2026 మ.3.00 గం॥లలోపు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయం, గ్రౌండ్ ఫ్లోర్, డి.నెం.522-ఎ, కాకుమాను టవర్స్ ఎదురు, రెడ్డినగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా, ఏ.పి.-522601** నందు సమర్పించవలెను. బ్రోకర్లు లేదా మధ్యవర్తులు అనుమతించబడరు. ఎటువంటి కారణములు చూపకుండానే ఏవైనా లేదా అన్ని బిడ్ లను తిరస్కరించే హక్కు బ్యాంకుకు కలదు. టెక్నికల్ బిడ్‌ను బిడ్డర్లు/వారి ప్రతినిధుల సమక్షంలో **ది.02-05-2026 సా. 5.00 గం.**లకు తెరువబడును.

రీజనల్ మేనేజర్, రీజనల్ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట.

నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: విత్తనం, ఎరువులు, పురుగు మందు దుకాణదారులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏడీఏ మోహన్‌రావు హెచ్చరించారు. ఫిరంగిపురం రైతు సేవా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని దుకాణాల్లో లైసెన్స్ ప్రదర్శించాలన్నారు. నిషేధిత రసాయన మందులు విక్రయిస్తే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. ఏవో వాసంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రత్తిపాడు: ఎల్‌నినో పరిస్థితుల వల్ల వివిధ పంటల్లో సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను పాటించాలని ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనీ సీహెచ్.వరప్రసాద్ సూచించారు. ఏపీ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం ఖరీఫ్ సీజన్-2026 సన్నద్ధతపై రైతుసేవా కేంద్ర సిబ్బందికి రెండు రోజుల శిక్షణ శుక్రవారం ముగిసింది. గొట్టిపాడు రైతుసేవా కేంద్రంలో నిర్వహించిన శిక్షణలో విత్తనాలు విత్త గుళికలతో కలిపి పొలంలో చల్లితే వర్షం కురిసిన వెంటనే మొలకెత్తుతాయని చెప్పారు. ఏవో సుగుణబేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతుసేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతోనే గర్భిణులకు ఆరోగ్యం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యులు రెహమాన్, శ్రీలక్ష్మి, సిబ్బంది

దుగ్గిరాల, న్యూస్‌టుడే: గర్భిణులు పోషకాహారం తీసుకోవడం ద్వారానే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని, కడుపులో ఉండే బిడ్డ మెదడు అభివృద్ధి చెందుతుందని స్థానిక పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఇజాజ్ అబ్దుల్‌రెహమాన్, మంగళగిరి ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ శ్రీలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక పీహెచ్‌సీలో గర్భిణులు, ప్రజలతో వీరు సమావేశమయ్యారు. పోషణ్ పక్వాడ, స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహారాన్ని గర్భిణులు, పిల్లలు తినాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతనూ వివరించారు. ఎయిమ్స్ వైద్యులు సుభిక్ష, నందిత, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వాణి, సమాజ ఆరోగ్య అధికారిణి సునీత, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వంకదార సుబ్బారావు, సూపర్‌వైజర్ లలితకుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ★ **న్యూస్‌టుడే, బృందం:** పెదనందిపాడు మండలం రావిపాడు ఉప ఆరోగ్య కేంద్రం, వట్టిచెరుకూరు మండలం కాట్రపాడు పీహెచ్‌సీ, ప్రత్తిపాడు మండలం నడింపాలెం, పాతమల్లాయపాలెం, గుంటూరు గ్రామీణ మండలం మల్లవరం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ మంగళగిరి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No.32/2025 in O.S No.961/2022

బిట్వీన్

పెంటారెడ్డి సందీప్తిరెడ్డి ... డిక్రీ హోల్డర్

మరియు

తుమ్మల వెంకటరెడ్డి ... జె.డి.ఆర్

పైన పేర్కొన్న ఎగ్జిక్యూషన్ పిటిషన్ (E.P)లో డిక్రీ మొత్తం డబ్బును వసూలు చేయడం కోసం జె.డి.ఆర్.కు చెందిన క్రింద పేర్కొన్న స్థిరాస్తులను శ్రీ కోర్టువారి ముందు ది.28.04.2026 తేదీన ఉదయం 10.30 ని॥ల నుండి సాయంత్రం 5 గంటల లోపు బహిరంగంగా వేలం నిర్వహించబడును. కావున యావన్మందికి తెలియచేయబడినది.

వేలం ప్రకటన

షెడ్యూల్

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ డిస్ట్రిక్ట్, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం D.No.584/B, Ac.0.67 సెంట్ల భూమి **హద్దులు:- తూర్పు:** పండితారాధ్యుల బసవయ్య గారి భూమి హద్దు, **దక్షిణం:** యెజ్జు ఆదినారాయణ మరియు ఇతరుల భూమి హద్దు, **పడమర:** తుమ్మసాల లక్ష్మారెడ్డి గారి భూమి హద్దు, **ఉత్తరం:** ఆకుల వీరాస్వామి గారి భూమి హద్దు.

డి.హెచ్.ఆర్ విలువలు: రూ.4,50,000/-

అమీనా విలువ: రూ.70,00,000/-

ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, తాడికొండ సబ్ డిస్ట్రిక్ట్, తాడికొండ మండలం, తాడికొండ గ్రామం D.No.572, Ac.0.47.1/2 సెంట్ల భూమి **హద్దులు:- తూర్పు:** గద్దె గుండయ్యగారి భూమి హద్దు, **దక్షిణం:** గోగినేని శివరామకృష్ణయ్య గారి భూమి హద్దు, **పడమర:** పండితారాధ్యుల బసవయ్యగారి భూమి హద్దు, **ఉత్తరం:** బిట్ర సీతారావమ్మ గారి భూమి హద్దు.

డి.హెచ్.ఆర్ విలువలు: రూ.3,50,000/-

అమీనా విలువ: రూ.50,00,000/-

వేలం తేదీ: 28.04.2026

తదుపరి విచారణ తేదీ: 13.05.2026

(కోర్టువారి ఉత్తర్వులు ప్రకారము)

మంగళగిరి ది.10.04.2026

B.L.చిన్నయ్య, D.అశోక్‌కుమార్

డిహెచ్ఆర్ తరుపు న్యాయవాదులు

రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ

కొర్నెపాడు (వట్టిచెరుకూరు): ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్యం ప్రకృతి వ్యవసాయం- 2026 ఖరీఫ్ పంట కాలంపై కొర్నెపాడు రైతునేస్తం ఫౌండేషన్‌లో రైతు సేవా కేంద్రం సిబ్బందికి, క్యాడర్‌కు శుక్రవారం శిక్షణ జరిగింది. గుంటూరు జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఎం.పద్మావతి, ఆత్మ ఏడీఏ సునీత, వట్టిచెరుకూరు మండలం వ్యవసాయశాఖ అధికారిణి సునీత శిక్షణకు హాజరై సలహాలు ఇచ్చారు. రైతునేస్తం ఫౌండేషన్ లోని గోశాల, ఘన జీవామృతాల తయారీ తదితర అంశాలపై ఫౌండేషన్ సీఈవో సాంబశివరావు వివరించారు. రాబోయే ఖరీఫ్ కాలంలో విత్తనాలు మొలకెత్తడానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన తెలిపారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేడీఏ పద్మావతి, ఆత్మ ఏడీఏ సునీత

ఆవిర్భావ దినోత్సవంలో సంఘం నాయకులు

చేనేత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపండి

తాడేపల్లి, మంగళగిరి: చేనేతలు ఎదుర్కొనే సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు కోరారు. సంఘం 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత పతాకాన్ని ఆవిష్కరించారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. నాయకులు నందం బ్రహ్మేశ్వరరావు, మోహన్‌రావు, గిరి, శ్రీనివాసరావు, బండి నాగేంద్రరావు, వంగర ఉమామహేశ్వరరావు, వెనిగళ్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ప్రతిష్ఠా ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

కంఠంరాజుకొండూరు (దుగ్గిరాల), న్యూస్‌టుడే: కంఠంరాజుకొండూరు మహంకాళి అమ్మవారి ఆలయ 49వ ప్రతిష్ఠా వార్షికోత్సవాలు వచ్చే నెల 7వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఈవో కోగంటి సునీల్‌కుమార్ శుక్రవారం తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాల్ని అమ్మవారికి సారె తెచ్చే చిలువూరు ప్రజల సమక్షంలో ఆవిష్కరించారు. మే 7 నుంచి 11వ తేదీ వరకూ ఉత్సవాలు ఉంటాయని, అమ్మవారు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిస్తారని చెప్పారు. చిలువూరు మాజీ సర్పంచి యేళ్ల జయలక్ష్మి, తోటకూర సీతారామయ్య, యడ్ల బాలకృష్ణ, మండవ మౌళయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా అటెండర్ ఆత్మహత్య

తాడేపల్లి, న్యూస్‌టుడే: సంధ్యారాణి (40) తుళ్లూరు మండలం వెంకటపాలెంలోని యూనియన్ బ్యాంకు శాఖలో అటెండర్‌గా పనిచేస్తూ యనమలకుదురులో నివాసం ఉంటున్నారు. ఈ నెల 5న ఆమె సీతానగరంలో ఉన్న కుమారుడి ఇంటికి వచ్చారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎలుకల మందు తాగి అస్వస్థతకు గురికాగా ఆమెను విజయవాడ ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ నెల 9న రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఆమె కుమారుడు అఖిల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడి..

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రూరల్ మండలం బ్రహ్మారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న సోను (35) జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 4న సోను ఇంటి ముందు నిలబడి ఉండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లింది. తీవ్రగాయాలైన అతడిని జీజీహెచ్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించాడు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank इलाहाबाद ALLAHABAD

తాడేపల్లి బ్రాంచి

నెహ్రూ బొమ్మ సెంటర్ దగ్గర, మెయిన్ రోడ్డు, తాడేపల్లి(పోస్టు), గుంటూరు జిల్లా-522501, ఫోన్: 08645-272972, 7396384216 ఇ-మెయిల్: tadepalli@indianbank.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

"APPENDIX - IV-A" [See proviso to rule 8(6) / 9(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/9(1) తో చదువుకుననే నిబంధన క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)ల చేత సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, తాడేపల్లి బ్రాంచికి తనఖా/ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను, బకాయిసొమ్ము ది.10-04-2026 నాటికి రూ.6,44,485/- (అక్షరాల ఆరు లక్షల నలభైనాలుగు వేల నాలుగు వందల ఎనభైఐదు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు, ఖర్చులు మొ॥ వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్, తాడేపల్లి బ్రాంచి యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని లాంఛనాత్మక/నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. మరియు సదరు ఆస్తిని ది.15-05-2026 తేదీన "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే విక్రయించబడునని ఋణగ్రహీత : మెస్సర్స్ బాబు పౌల్ట్రీస్ యొక్క యజమాని: శ్రీ షేక్ కరీముల్లా మరియు శ్రీమతి షేక్ చిన్నమ్మ, భర్త: గాలిబ్ షరీఫ్ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరములు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామం, డి.నెం.617/బి, మరియు ది.22-11-2016 నాటి మేడికొండూరు మండలం, ఎండోమెంట్ యొక్క తహసీల్దార్ గారి ఎఫ్ఎల్ఆర్ నెం.1157/2016 ప్రకారం కొత్త డి.నెం.617/డి నందలి ఎ.0.58 సెంట్లు లేదా 0.234 హెక్టార్లు లేదా 2807.2 చ॥గ॥లు విస్తీర్ణంలో పౌల్ట్రీ షెడ్లతో పాటు గల భూమికి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** గవర్నమెంట్ పొలిమేర(రోడ్డు), **దక్షిణం:** షేక్ చిన్నమ్మ యొక్క భూమి, **పడమర:** కోడిగుంట ఈపూరి కోటమ్మ యొక్క భూమి, **ఉత్తరం:** యర్రంశెట్టి కృష్ణమూర్తి వగైరాల యొక్క భూమి..

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఏమి లేవు
రిజర్వు ధర	రూ.57,58,434/-
ధరావత్తు సొమ్ము	రూ.5,75,843/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.10,000/-
ఇ-వేలం మొక్క తేదీ మరియు సమయం	తేది: 15-05-2026 ఉ॥10.00 గం॥ల నుండి సా॥04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB50412957346

బిడర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance** ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి **PSB Alliance** ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెంబర్ **8291220220**కు మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో లభించే ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లకు కాల్ చేయండి **PSB Alliance** ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కోసం దయచేసి **support.baanknet@psballiance.com** ను మరియు ఇయండి స్థితి కోసం **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సంప్రదించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్: **8291220220** ను సంప్రదించండి. **https://baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చటబద్ధమైన/ చటబద్ధం కాని బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలుదారే భరించవలెను.

స్థలం: తాడేపల్లి, సం/- అధీకృత అధికారి,

తేది: 10-04-2026 ఇండియన్ బ్యాంక్, తాడేపల్లి బ్రాంచి, గుంటూరు జిల్లా.